మొదటి పేజీ తరువాయి

# యుద్ధం పరిష్కారం కాదు..

## భారత్‌పాక్ ఉద్రిక్తతలపై ఐరాస కీలక ప్రకటన



పాక్, భారత్ ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరడం బాధాకరమని.. ఇలాంటి సమయంలో రెండు దేశాలు సంయమనం పాటించాలని కోరుతున్నానని సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ పేర్కొన్నారు. పహల్గామ్ దాడి తర్వాత భావోద్వేగాలను అర్థం చేసుకోగలం.. కానీ ఈ సమయంలో ఇరుదేశాల పొరపాట్లు చేయొద్దు.. సైనిక చర్య పరిష్కారం కాదని హితవు పలికారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు నివారించే ఏ చర్యకైనా సహకరిస్తామని పేర్కొన్నారు. కాగా, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ఏరియా బైసారన్ మైదాన ప్రాంతంలో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించిన విషయం తెలిసిందే. ఉగ్రమూకలు కురిపించిన తుటాల వర్షానికి 26 మంది పర్యాటకులు బలయ్యారు. ఈ ఉగ్రదాడి వెనక పాక్ హస్తం ఉన్నట్లు గుర్తించిన భారత్.. దాయాది దేశంపై తీవ్ర ఆగ్రహంగా ఉంది. ఈ నేపథ్యంలోనే పాక్‌తో పూర్తిగా దౌత్య సంబంధాలు తెంచుకుని.. పలు ఆంక్షలు విధించింది. సింధు నది జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుని పాక్‌ను దెబ్బకొట్టింది. దీంతో ఇరుదేశాల మధ్య యుద్ధ మేఘాలు అలుముకున్నాయి. ఈ నేపథ్యంలో ఐరాస పై విధంగా స్పందించింది.

# రానున్న మూడేళ్లలో రూ.2 లక్షల కోట్ల పనులు



**10 నెలల్లో ఉప్పల్ పైవంతెన..**
**ఎలాంటి పరిస్థితులున్నా 8-10 నెలల్లో ఉప్పల్ పైవంతెనను పూర్తి చేస్తాం. పైవంతెనలను గడువుకంటే ముందు పూర్తి చేస్తే రూ.1 లక్ష బహుమతి, ఆలస్యమైతే రూ.1.5 లక్ష జరిమానా విధించే విధానాన్ని తీసుకొచ్చాం.**

మంచిర్యాల ఆసిఫాబాద్ గోయగాం నాలుగు వరుసల రహదారిని జాతికి అంకితం చేస్తూ.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పలు అభివృద్ధి పనులను కుమురం భీం జిల్లా రెబ్బెన మండలంలో కాగజ్‌నగర్ క్రాస్‌రోడ్డు వద్ద నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ. చిత్రంలో వెడ్మ బొజ్జు, రామారావు పటేల్, పాయల్ శంకర్, వంశీ కృష్ణ, గోడం నగేశ్, కిషన్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, బండి సంజయ్, సీతక్క, కోవ లక్ష్మి, హరీశ్‌బాబు, దండే విఠల్ ప్రాజెక్టుల్లో పూడిక తీయాలి..

తెలంగాణ సీఎం, మంత్రులను ఒక్కటే కోరుతున్నా.. ప్రాజెక్టుల్లో పూడికతీద్దాం, రైతులు బంగారు పంటలు పండించేలా చూద్దాం. ఇందుకు తగిన ప్రణాళికలను తయారు చేయండి. జగిత్యాలకరీంనగర్ 59 కి.మీ. నాలుగు వరుసల రహదారిని మూడు నెలల్లో పూర్తి చేస్తాం. ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, ఖమ్మం రహదారి, నాగ్‌పుర్‌విజయవాడ రోడ్డు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేస్తాం. తెలంగాణమహారాష్ట్రలను అనుసంధానించేలా ఆర్మూర్, మంచిర్యాల, తాండూరు, కౌటాల, ఆళ్లపల్లి రోడ్డుకు నిధులు కేటాయిస్తాం. హైదరాబాద్‌నాగ్‌పూర్ మార్గంలో ట్రాఫిక్ పెరుగుతున్నందున ఆరు వరుసలుగా విస్తరిస్తాం'' అని గడ్కరీ హామీ ఇచ్చారు. రాష్ట్రం భూసేకరణ పూర్తి చేయాలి: కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..''65 ఏళ్ల పాలనలో తెలంగాణలో నిర్మాణమైన జాతీయ రహదారుల పొడవు 2,500 కి.మీ. ఈ పదేళ్లలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ 2,600 కి.మీ రోడ్లను రాష్ట్రంలో నిర్మించారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అంబర్‌పేట్ పైవంతెనకు కేంద్రం నుంచి ఆమోదం తీసుకొచ్చా. శ్మశానాల వద్ద భూసేకరణకు ఇబ్బందులొచ్చాయి. చివరకు వంతెన డిజైనులో మార్పులు చేశాం. స్టీలు దిమ్మెలతో వంతెనను పూర్తి చేశాం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి.. ఆరు ప్రాంతాల్లో నిలిచిన భూసేకరణను పూర్తి చేసి, సర్వీసు రోడ్లను అందుబాటులోకి తేవాలి. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ అకాడమీని త్వరలో ప్రారంభించనున్నాం'' అని తెలిపారు. పార్టీలకు అతీతంగా నితిన్ గడ్కరీ రహదారి ప్రాజెక్టులను ఆమోదిస్తున్నారని.. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని కూడా కేంద్రమే చేపట్టాలని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌రామగుండం రహదారిని 8 వరుసలుగా విస్తరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. రాష్ట్రంలో అనేక గ్రామాల రహదారుల పనులకు అటవీ అనుమతులు అడ్డంకిగా ఉన్నాయని.. అనుమతులు వచ్చేలా చూడాలని కేంద్ర మంత్రి గడ్కరీని రాష్ట్ర మంత్రి సీతక్క కోరారు. శామీర్‌పేట్‌కరీంనగర్ రోడ్డును జాతీయ రహదారిగా గుర్తించాలని, బాలానగర్, గండి మైసమ్మ, జీడిమెట్ల, సనత్‌నగర్‌ను కలుపుతూ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం చేపట్టాలని ఎంపీ ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. అంబర్‌పేటలో జరిగిన కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీ అర్వింద్, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. వంతెన ప్రారంభోత్సవం సందర్భంగా భాజపా, కాంగ్రెస్ కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేయడంతో స్వల్ప తోపులాట జరిగింది.

పటాన్‌చెరులో పైవంతెనను ప్రారంభిస్తున్న నితిన్ గడ్కరీ. చిత్రంలో దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, విశ్వేశ్వర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, రఘునందన్‌రావు

జోడెద్దుల్లా పనిచేయాలి: బండి సంజయ్

'హైదరాబాద్ కరీంనగర్ మంచిర్యాల రాజీవ్ రహదారి నాగుపాములా అధ్వానంగా ఉందని, గుత్తేదారు సరిగా పనులు చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెప్పారు. 'ప్రధాని మోదీ రాష్ట్రంలో రూ.12 లక్షల కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోడెద్దుల్లా ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలి' అని పేర్కొన్నారు. విజయవాడకు ఆరులేన్ల రోడ్డు..

''విజయవాడహైదరాబాద్ జాతీయ రహదారిని రూ.10 వేల కోట్లతో 6 లేన్ల రహదారిగా మారుస్తాం. ఇండోర్‌హైదరాబాద్ మధ్య ప్రయాణ సమయం 10 గంటలకు తగ్గిస్తాం. హైదరాబాద్‌శ్రీశైలం మధ్య రానున్న ఎలివేటెడ్ కారిడార్‌తో ప్రయాణ సమయం 3 గంటలకు తగ్గుతుంది. కృష్ణా నదిపై నిర్మించనున్న సోమశిలసంగమేశ్వరం ఐకానిక్ బ్రిడ్జి గోపురం డిజైన్‌తో ఉంటుంది. ఆ వంతెన ప్రపంచ పర్యాటక కేంద్రంగా నిలుస్తుంది. హైదరాబాద్ నుంచి తిరుపతికి దూరం తగ్గనుంది

మొదటి పేజీ తరువాయి

# సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే 'సమరం' అంటే ఎలా?: రేవంత్‌రెడ్డి



ఈ కబురు, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని, బద్నాం చేయాలని కొన్ని రాజకీయ పార్టీలు కుట్ర పన్నుతున్నాయని, ఉద్యోగులను రెచ్చగొట్టి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాజకీయ పార్టీలు, విపక్ష నేతల చేతుల్లో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దని కోరారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిందిపోయి సమరం చేస్తామని ఉద్యోగ సంఘాలు అంటున్నాయని, ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నందుకు సమరం చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రంలో పోలీసు శాఖ సోమవారం ఓ టీవీ ఛానెల్‌తో కలిసి నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి ఇచ్చిన అల్టిమేటంపై ఘాటుగా స్పందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయం, అప్పులు, వడ్డీలపై సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఉద్యోగులు, ప్రజల కోసమే తాను పనిచేస్తున్నానని.. ఉద్యోగులు, తాను వేర్వేరు కాదని, అందరం కలిసి తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. 9 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు.. పేదలు, ప్రజల సేవలో ఉండాలన్నారు. నేతల చేతుల్లో పావులుగా మారి.. ప్రజల గుండెల్లో చురకత్తులు గుచ్చొద్దని కోరారు. ''ఉద్యోగుల కోర్కెలు తీర్చేందుకు మేం సిద్ధంగా లేం. ఉన్నదాంతోనే సర్దుకోవాలి. ప్రతినెలా వచ్చే రూ.18,500 కోట్ల ఆదాయం ఉద్యోగుల జీతాలు, గుత్తేదారుల బిల్లులు, సంక్షేమ పథకాల అమలుకు సరిపోతోంది. అదనపు ఆదాయం రావాలంటే ఖర్చులు తగ్గించుకోవడం, కొత్తగా పన్నులు వేయడం ఒక్కటే మార్గం. సంక్షేమ పథకాలు ఆపటం లేదా బియ్యం, ఉప్పు, పప్పు వంటి నిత్యావసరాల ధరలు పెంచడం చేయాలి. ఈ రెండిట్లో ఏం చేయాలో చెప్పాలి. కావాలంటే 10 లక్షల మంది ప్రజలతో నేనే సమావేశం ఏర్పాటు చేస్తాను. అక్కడే దీనిపై చర్చిద్దాం. ప్రభుత్వంపై సమరంతో శాంతిభద్రతల సమస్యలు ప్రభుత్వంపై సమరం చేస్తే శాంతిభద్రతల సమస్యలు వస్తాయి. రాష్ట్రం పరువు బజారున పడుతుంది. కుటుంబ పెద్దగా చెబుతున్నా. ఉద్యోగ సంఘాల నాయకులు పునరాలోచించుకోవాలి. రాష్ట్రం ఆర్థికంగా అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న తరుణంలో ప్రభుత్వంపై సమరం చేస్తామనడం ఎంతవరకు సమంజసం? రాష్ట్ర జనాభాలో 3 శాతం మంది ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు మిగతా 97 శాతం ప్రజలపై యుద్ధం ప్రకటించడం విస్మయం కలిగిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు కలిస్తేనే ప్రభుత్వం. అందులో భాగస్వాములుగా ఉన్న మీరు ఎవరిపై యుద్ధం చేస్తారు? సమస్యలుంటే చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నాం. అప్పులు, వడ్డీలకే రూ.7 వేల కోట్ల చెల్లింపులు తెలంగాణ రాకముందు అప్పులు, వడ్డీలకు ప్రభుత్వం ఏటా రూ.6 వేల కోట్ల నుంచి రూ.7 వేల కోట్లు చెల్లించేది. ప్రస్తుతం అసలు, వడ్డీలు కలిపి నెలకే రూ.7 వేల కోట్లు చెల్లించాల్సి వస్తోందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. మా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఇప్పటివరకూ రూ.1.58 లక్షల కోట్ల అప్పులు చేశాం. ఇందులో రూ.1.52 లక్షల కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలు చెల్లించడానికే సరిపోయింది. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను నిలిపివేయకపోగా.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మొదలు అనేక కొత్త పథకాలను ప్రవేశపెట్టాం. అయినప్పటికీ ఉద్యోగులకు ప్రతి నెలా 1నే జీతాలు ఇస్తున్నాం. అంతకుముందు పదేళ్లలో ఏ ఒక్క నెలలోనూ 1న జీతాలు పడలేదన్న విషయం గుర్తుంచుకోవాలి. మేం అధికారంలోకి వచ్చాక రూ.20,617 కోట్ల రైతు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ పెండింగ్‌లో పెట్టిన రూ.7,625 కోట్ల రైతుబంధు పథకం బకాయిలు చెల్లించాం. మా ప్రభుత్వం వచ్చాక రైతులకు రూ.30 వేల కోట్లు చెల్లించాం. కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణమంటూ 11% వడ్డీకి రూ.50 వేల కోట్లు అప్పులు తెచ్చింది. ఇప్పుడు అవి గుదిబండగా మారాయి. దీంతోపాటు రూ.7,500 కోట్లకు ఔటర్ రింగు రోడ్డే కాదు, ఖరీదైన భూములు కూడా అమ్మేశారు. అడ్డగోలుగా అప్పులు చేసినాయన ఫాంహౌస్‌లో పడుకున్నారు. మూడు నెలలకోసారి బయటకొచ్చి 'ఇది విఫలమైంది, అది విఫలమైంద'ని విమర్శిస్తున్నారు. ఆదాయం రూ.3 లక్షల కోట్లుందని ఆయన చెబితే ఏదోవిధంగా చక్కబెట్టొచ్చనుకున్నాను. అప్పులు రూ.8.5 లక్షల కోట్లున్నాయని అధికారంలోకి వచ్చాక తెలిసింది. దీన్నుంచి గట్టెక్కేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించాలి. ప్రభుత్వ పథకాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులపై లేదా? మీకు ఉద్యోగం ఇచ్చినవాళ్లే మాకు అవకాశం ఇచ్చారు. ప్రతి నెలా ప్రభుత్వం నడిపేందుకు రూ.22,500 కోట్లు అవసరం కాగా.. రూ.18,500 కోట్ల ఆదాయం వస్తోంది. ఇంతకంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువగా వచ్చే పరిస్థితి లేదు. జీతాలు, పింఛన్లు, సంక్షేమ పథకాలకు రూ.4 వేల కోట్లు అప్పులు చేయాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో నేను ఏం చేయాలో, దేన్ని ఆపాలో ఉద్యోగ సంఘాల నాయకులు చెప్పాలి. ముఖ్యమంత్రి హోదాలో ప్రత్యేక విమానంలో ప్రయాణించే అవకాశం ఉంది. అయినప్పటికీ విదేశాలకు వెళ్లినప్పుడూ ఎకానమీ క్లాస్‌లోనే ప్రయాణిస్తున్నాను. రూపాయి రూపాయి లెక్కలు వేస్తూ రాష్ట్రాన్ని నడిపిస్తున్నాను. అధికారం చేపట్టిన తర్వాత ఒక్క గంట కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నాను. కుటుంబ ఖర్చులకు లెక్కలు వేసినట్టే.. మేం కూడా ఉన్నదాంట్లో సర్దుబాటు చేసేందుకు బడ్జెట్ పద్మనాభం లెక్కలు వేయాల్సి వస్తోంది. నన్ను కోసినా ఇంతకు మించి ఇవ్వలేం. డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణకు సాంకేతికతడ్రగ్స్, సైబర్ నేరాల కట్టడిలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. శాంతిభద్రతల నిర్వహణలో తెలంగాణ పోలీస్ ప్రథమ స్థానంలో ఉంది. సురక్షితమని భావించిన ప్రాంతంలోనే వ్యాపారవేత్తలు పెట్టుబడులు పెడతారు. రూ.2.28 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకట్టుకున్నామంటే ఇక్కడ శాంతిభద్రతలు ఎంత భద్రంగా ఉన్నాయో అర్థం చేసుకోవాలి. అమెజాన్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ రూ.60 వేల కోట్ల పెట్టుబడి పెట్టింది. ఐపీఎస్ అధికారులు మరణిస్తే బాధిత కుటుంబానికి రూ.2 కోట్లు, డీఎస్పీ స్థాయిలోని వారికి రూ.కోటిన్నర నష్టపరిహారం ఇవ్వాలని, మిగతా సిబ్బందికి ప్రాణనష్టం, అంగవైకల్యం సంభవిస్తే మానవత్వంతో ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పోలీసు పిల్లల భవిష్యత్ కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేశాం'' అని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, నగర కొత్వాల్ సీవీ ఆనంద్, ఐజీ రమేశ్‌రెడ్డి, సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి, పోలీసు ఉన్నతాధికారులు రవి గుప్తా, నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, శిఖా గోయెల్, సందీప్ శాండిల్య, టీవీ ఛానల్ ప్రతినిధులు ఉమేశ్ శరాఫ్, భరత్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశంతో గత ప్రభుత్వం పదవీ విరమణ వయసును 58 నుంచి 61 ఏళ్లకు పెంచింది. విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.8,500 కోట్లు, నెలనెలా జీతాలు, పింఛన్లు, బెనిఫిట్స్, దాచుకున్న సొమ్ము రూ.9 వేల కోట్లను గత ప్రభుత్వం బకాయి పెట్టింది. ఇప్పుడు ఆరోపణలు చేస్తున్న రాజకీయ పార్టీలు తమకు వారసత్వంగా బకాయిలు ఇచ్చాయని గుర్తుంచుకోవాలి. ఉచిత కరెంటు ఇచ్చానంటూ ఆయన (కేసీఆర్‌నుద్దేశించి) రూ.వేల కోట్లు బకాయిలు పెట్టిపోయారు. సింగరేణి బొగ్గు కొని రూ.వేల కోట్ల బకాయిలు, రూ.50 వేల కోట్లు కాంట్రాక్టుల బిల్లులు ఆపేశారు. సంక్షేమ పథకాలను ఆపకుండా కొత్త కోరికలు నెరవేరవు. కొత్త కోరికలు కోరుకుని ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతింది. ధర్నాలు చేస్తే దివాలా రాష్ట్రంగా మారుతుంది. ఎక్కడా అణాపైసా అప్పు పుట్టడం లేదు. ఎవర్ని కలవాలని పోయినా ముఖం చూపట్లేదు. దిల్లీ వెళ్లినా అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదు. చెప్పులు ఎత్తుకెళ్తామన్నట్టు ఎవ్వరూ మమ్మల్ని నమ్మట్లేదు. దీనికి స్వీయనియంత్రణే పరిష్కారం. వీధికెక్కి రచ్చచేసి పరువు బజారున పడేస్తామంటే కుటుంబ పెద్దగా నేను వద్దని వారిస్తాను. నెలకు రూ.1,000 కోట్లు సాగునీటి మీద ఖర్చు చేస్తే 20 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వవచ్చు. ప్రతినెలా కాంట్రాక్టు పనులకు రూ.1,000 కోట్లు దొరకటం లేదు. చిన్న చిన్న గ్రామాలకు రోడ్లు వేసేందుకు అణాపైసా లేదు. గుంతలు పూడ్చుదామంటే (డాంబర్ వేద్దామంటే) డబ్బుల్లేవు. పూర్తిగా దివాలా తీస్తే ఎలా ఉంటుందో.. రాష్ట్రం అలా మారింది. అందుకే సహకరించాలని చెబుతున్నా.

# 'భారత్ ప్రతీకార చర్యలకు పాల్పడితే'.. పాక్ ఆర్మీ చీఫ్ మేకపోతు గాంభీర్యం



అయితే.. పహల్గాం దాడికి వారం రోజుల ముందు మునీర్ పాకిస్థాన్‌లో... కశ్మీర్‌పై చేసిన ప్రసంగమే కారణమై ఉండొచ్చని భారత నిఘా వర్గాలు అనుమానం వ్యక్తం చేశాయి. ఓవర్సీస్ పాకిస్థాన్ కన్వెన్షన్‌లో ఆయన మాట్లాడుతూ.. 'మన ఉద్దేశం స్పష్టం. కశ్మీర్ గతంలోనూ మన జీవనాడిలా ఉండేది. భవిష్యత్తులోనూ ఉంటుంది. దానిని మనం ఎప్పటికీ మరిచిపోలేం. మన కశ్మీరీ సోదరుల పోరాటంలో.. వారిని ఒంటరిగా వదిలేయం. మన జీవితంలోని ప్రతి అంశంలోనూ హిందువుల కంటే భిన్నమని భావించిన మన పూర్వీకుల ఆలోచనలను అప్పుడే వారు గుర్తుంచుకుంటారు. మన మతాలు, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆకాంక్షలు భిన్నమైనవి. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది. మనవి రెండు దేశాలు' అని మునీర్ వ్యాఖ్యానించారు. ఆ తర్వాతే పహల్గాం దాడి చోటుచేసుకుంది. అదే సమయంలో పాక్ వాయుసేనకు చెందిన రవాణా, నిఘా విమానాలను కరాచీ నుంచి లాహోర్, రావల్పిండి బేస్‌లకు తరలించడం అనుమానాలను బలపరుస్తోంది. 2019లో పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ వాహనంపై దాడి జరిగినప్పుడు మునీర్ పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ అధిపతిగా ఉన్నారు. ఆ దాడి ఆయన కనుసన్నల్లోనే జరిగిందని చెబుతారు. ఇప్పుడు ఆయనే ఆర్మీ చీఫ్ కావడంతో భారత్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకను ఉసిగొల్పుతున్నారనే ఆరోపణలున్నాయి.

# ఆర్టీసీ సమ్మె సబబేనా? కేసీఆర్ విధానమే కరెక్టా? సోషల్ మీడియాలో రచ్చ

ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాతే...

నిజానికి తెలంగాణ ఆర్టీసీలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి కార్మికసంఘాలు యాక్టివ్ అయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఇచ్చినహామీలను అమలు చేస్తున్నామని, అలాగే ఆర్టీసీ కార్మికులకు కూడా త్వరలో వారి డిమాండ్లను పరిష్కరిస్తామని చెబుతుంది. చర్చలకు రావాలని ఇటు మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పిలుపు నిచ్చారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే లాభాలు పడుతుందని, ఇలాంటి సమయంలో సమ్మెకు దిగడం మరింత సంస్థపై భారం మోపేలా చేస్తుందని ప్రభుత్వం నుంచి వాదన వినిపస్తుంది. కొన్నిరాజకీయ పార్టీల అనుబంధ సంఘాల కార్మికులు మాత్రమే సమ్మెకు దిగుతున్నారని, వారు రెచ్చగొట్టడం వల్లనే సమ్మెకు దిగుతున్నారని ప్రభుత్వం భావిస్తుంది. ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోకుండా సమ్మెకు దిగడమేంటని ప్రభుత్వం గట్టిగానే ప్రశ్నిస్తుంది.

సమ్మెకు దిగితే నష్టమెవరికి?

ఈ కబురు:ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే ప్రజలు ఇబ్బందులు పడతారు. దాని వల్ల ప్రభుత్వానికి కొంత చెడ్డపేరు వస్తుంది. దానిని ఆశించిన కొందరు రాజకీయ పార్టీల నేతలు ఆర్టీసీ కార్మికసంఘాలను రెచ్చగొట్టి సమ్మె వైపు నడిపిస్తున్నాయని ప్రభుత్వం భావిస్తుంది. కార్మిక సంఘాలతో చర్చలు చేయడానికి తాము ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నామని, వారు ఎప్పుడైనా వచ్చి తమతో మాట్లాడవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పినా మొండి తనంతో సమ్మెకు వెళుతున్నట్లు ప్రకటించడం ఏంటని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఆర్టీసీ కార్మిక సంఘాలు సమ్మెకు దిగితే నష్టపోయేది ప్రజలు మాత్రమే కాదని, కార్మికులు కూడా అని గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఆర్టీసీ కార్మికులు తమ కుటుంబ సభ్యులుగా భావిస్తామని, ఏదైనా ఉంటే చర్చలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చినా రాకుండా సమ్మెకు దిగడమేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నెల మొదటి తేదీన జీతం ఇస్తున్నందుకు సమ్మెకు దిగుతున్నారా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా అంటు నిలదీశారు.

కేసీఆర్ హయాంలో ఏం జరిగింది?

ఆర్టీసీ కార్మికుల సమ్మెపై ప్రజల్లో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ఆర్టీసీ కార్మిక సంఘాలకు కేసీఆర్ వంటివారు అవసరమన్నఅభిప్రాయం సోషల్ మీడియాలో బలంగా వ్యక్తమవుతుంది. గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగినప్పుడు కేసీఆర్ ఏం చేశారన్నది మర్చిపోయారా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. చివరకు ఆర్టీసీ కార్మిక సంఘాలను కూడా రద్దు చేసిన చరిత్ర కేసీఆర్ ది అని, అలాంటి కేసీఆర్ లాంటి నేతలే వీరికి అవసరమని వ్యాఖ్యానిస్తున్నారు. నాడు సమ్మె అంటేనే కేసీఆర్ ప్రభుత్వంలో కఠినంగా వ్యవహరించిన విషయం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నిస్తున్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఒంటికాలిపై లేవడం దేనికంటూ నిలదీస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే చులకనగా మారిపోయి కార్మిక సంఘాలు కొందరు చెప్పినట్లు నడుస్తున్నాయంటూ సోషల్ మీడియాలో కొందరు నేరుగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజలను ఇబ్బంది పెట్టకుండా కార్మికులు తమ సమస్యలను పరిష్కారం కావాలంటే ప్రభుత్వం వద్దకు వెళ్లి చర్చించాలని, అంతే తప్ప చర్చలకు వెళ్లకుండా సమ్మెకు వెళతామని ప్రకటిస్తే నష్టపోయే దానిలో ఆర్టీసీ కార్మికులు కూడా ఉంటారని హెచ్చరిస్తున్నారు.

గత ప్రభుత్వ హయాంలో యాభై రెండు రోజులు...

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. అయితే ప్రభుత్వం అప్పట్లో చర్చలకు కూడా పిలవలేదు. దాదాపు యాభై రెండు రోజుల పాటు సమ్మె కొనసాగింది. కార్మికులు రెండు నెలల పాటు జీతాలు లేక ఇబ్బందులు పడ్డారు. 2019 అక్టోబరు 4వ తేదీన అర్ధరాత్రి నుంచి ప్రారంభమయిన సమ్మె సుదీర్ఘంగా కొనసాగింది. నాడు తెలంగాణలో ముఖ్యమైన దసరా పండగకు వెళ్లిన ప్రజలు తిరిగి వచ్చేందుకు ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం మాత్రం కార్మిక సంఘాల డిమాండ్లకు తలొంచలేదు. మూడు రోజుల పాటు జరిగిన చర్చలు విఫలమయ్యాయి. అయితే నవంబరు 25న కార్మిక సంఘాలు సమ్మెను ముగించాయి. నాడు రెండు రోజుల పాటు సమ్మెలోకి దిగిన కార్మికులను విధుల్లోకి అనుమతించకపోవడాన్ని కూడా నేడు కొందరు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.తర్వాత అదే కేసీఆర్ ఆర్టీసీ కార్మిక సంఘాలను తన ఇంటికి భోజనాలను పిలిచి వారి డిమాండ్లలో కొన్నింటిని తీర్చారు. ఇప్పుడు కూడా అలాంటి సమస్యలను కొని తెచ్చుకోవద్దని కొందరు సూచిస్తున్నారు. తమ డిమాండ్ల కోసం సమ్మెకు దిగడంలో తప్పులేదని, అదే సమయంలో ప్రజలకు జరిగే నష్టంతో పాటు ప్రభుత్వ ఆర్థికపరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

# భారత్‌కు అండగా ఉంటాం: రష్యా



**ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.**

ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్ ల మధ్య యుద్ధ వాతావరణ తలపిస్తోంది. ఈ ఉగ్రవాద చర్య పాకిస్తాన్ భూ భాగం నుంచే జరిగిందేనని బలంగా నమ్ముతున్న భారత్.. ఆ మేరకు ఆంక్షలు విధిస్తూ వస్తోంది. పాకిస్తాన్ ను అష్టదిగ్బంధనం చేసి ఉక్కిరిబిక్కిరి చేసే యత్నాలను ఇప్పటికే భారత్ ప్రారంభించింది. పాకిస్తాన్ పౌరులు భారత్ ను విడిచి వెళ్లిపోవాలనే ఆదేశాల దగ్గర్నుంచి పలు నిషేధాజ్ఞల్ని భారత్ అమలు చేస్తూ వస్తోంది. సింధూ జలాలను పాక్‌కు వెళ్లకుండా నిలిపివేయడం, భారత్‌లో పాకిస్తాన్‌కు చెందిన ప్రముఖుల యూట్యూబ్ చానెల్ల నిలిపివేత, భారత్ జలాల్లోకి పాక్ ఓడలు రాకుండా నిషేధం, పాక్ దిగుమతులపై నిషేధం ఇలా పలు రకాలైన ఆంక్షలతో పాక్‌ను ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ఉగ్రవాదుల్ని, వారి మద్దతు దారుల అంతు చూస్తాం..ఉగ్రవాదుల్ని, వారి మద్దతు దారుల అంతు చూస్తామని రెండురోజుల క్రితం మరోసారి హెచ్చరించారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. మానవాళికి ఉగ్రవాదం అనేది అతి పెద్ద వినాశనకారి అని పేర్కొన్న మోదీ.. ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఉగ్రదాడి తర్వాత మోదీ మాట్లాడుతూ.. పహల్గామ్ పై ఘటనకు బాధ్యులైన వారిని ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. వారిని మట్టిలో కలిపేస్తామంటూ మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తాజాగా మరోసారి ఉగ్రచర్యలకు సంబంధించి హెచ్చరికలు జారీ చేశారు.

మొదటి పేజీ తరువాయి

# మే 7న మాక్ డ్రిల్స్ చేపట్టండి.. రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు




ఈ కబురు: భారత్ పాకిస్థాన్ మధ్య యుద్ధం వస్తుందనే కథనాల నేపథ్యంలో కేంద్ర హోం శాఖ రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. శత్రుదాడి జరిగినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో ప్రజల భద్రతను నిర్ధారించేలా ఈ నెల 7వ తేదీన మాక్ డ్రిల్స్ నిర్వహించాలని తెలిపింది. మాక్ డ్రిల్ సమయంలో వైమానిక దాడి చేసేటప్పుడు వార్నింగ్ ఇచ్చేలా సైరన్ మోగించడం, దాడుల సమయంలో తమను తాము రక్షించుకోవడానికి పౌరులు, విద్యార్థులు మొదలైన వారికి శిక్షణ ఇవ్వడం లాంటివి ఉన్నాయి. అలాగే క్రాష్ బ్లాక్‌అవుట్ చర్యలను అందించడం, ముఖ్యమైన కర్మాగారాలు, స్థావరాలను దాచడానికి ఏర్పాట్లు త్వరగా చేయబడతాయి. తరలింపు ప్రణాళికలపై రిహార్సల్ చేయాలని మంత్రిత్వ శాఖ ఆర్డర్స్ ఇచ్చింది. పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి తర్వాత భారత్ పాక్ మధ్య మధ్య ఉద్రిక్తత పెరిగిన సమయంలో, పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడానికి భారత్ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో హోం మంత్రిత్వ శాఖ ఈ సూచనలను ఇచ్చింది. కాగా, చివరిసారిగా ఇటువంటి విన్యాసాలు 1971లో జరగగా ఆ ఏడాది భారత్ పాక్ యుద్ధం జరిగింది. దీంతో ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి ఏమైనా ఉంటుందా అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

మొదటి పేజీ తరువాయి

# అమెరికాకు కేసీఆర్ ఫ్యామిలీ! పాస్ పోర్టు రెడీ చేసుకున్న మాజీ సీఎం

కేటీఆర్ కుమారుడు హిమాన్షు, కుమార్తె అలేఖ్య ప్రస్తుతం అమెరికాలోనే విద్యాభ్యాసం చేస్తున్నారు. వాళ్లను చూసేందుకు, కొద్ది రోజుల పాటు గడిపేందుకు కేసీఆర్ తన సతీమణి శోభతో కలిసి అమెరికా వెళ్తారని ప్రచారం జరుగుతోంది. అయితే హిమాన్షు గ్రాడ్యుయేషన్ డేకు వెళ్లారని ఓ వైపు ప్రచారం జరుగుతుండగా.. అది సరికాదని హిమాన్షు గ్రాడ్యుయేషన్ పూర్తయ్యేందుకు ఇంకా సమయం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో కేసీఆర్ అమెరికా టూర్ పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. 22 తర్వాత కేటీఆర్బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఈ నెల 22వ తేదీ తర్వాత అమెరికా వెళ్లబోతున్నారు. ఇందుకు సంబంధించిన ప్రాసెస్ దాదాపు పూర్తయింది. ఇటీవలే జిమ్ లో వర్కవుట్ చేస్తూ స్వల్పంగా గాయపడ్డ కేటీఆర్ ప్రస్తుతం రెస్టులో ఉన్నారు. జూన్ 2వ తేదీన అమెరికాలో ప్రవాస తెలంగాణ వాసులు నిర్వహించే రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో ఆయన పాల్గొంటారు. 16న ఎమ్మెల్సీ కవిత ఈ నెల 16న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు వెళ్లనున్నారు. తమ కుమారుని గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి కవిత దంపతులు హాజరుకానున్నారు. విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు అనుమతి ఇవ్వడంతో ఆమె ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. లిక్కర్ స్కాం కేసులో నిందితురాలిగా ఉన్న కవిత విదేశీ పర్యటన కోసం ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు నుంచి అనుమతి కూడా తీసుకున్నారు.

## సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సాయిబాబా



సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సాయిబాబా

ఈకబురు, శేరిలింగంపల్లి : తెలంగాణ మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డికి శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం జిల్లెలగూడలోని జేవైఆర్ కన్వెన్షన్ లో నిర్వహించిన వేడుకలకు గచ్చిబౌలి బీఆర్ఎస్ నాయకులతో కలిసి సాయిబాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డిని శాలువతో సత్కరించిన సాయిబాబా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి చేసిన సేవలు ఎనలేవని అన్నారు. రంగారెడ్డి జిల్లా మంత్రిగా ప్రభుత్వం నుంచి పెద్దఎత్తున నిధులను జిల్లాకు మంజూరు చేయించారని తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. సబితా ఇంద్రారెడికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో సాయిబాబాతో పాటు బీఆర్ఎస్ నాయకులు దారుగుపల్లి నరేష్, రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఈ సారి నిర్మలమ్మ వంతు..

## పాక్‌ను మరో దెబ్బ కొట్టేందుకు ఇండియా భారీ స్కెచ్..!

ఈ కబురు,న్యూఢిల్లీ: యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన పహల్గాం ఉగ్రదాడితో పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆగ్రహంగా ఉంది. అమాయకుల ప్రాణాలు తీస్తోన్న ఉగ్రవాదులను పెంచిపోషిస్తోన్న దాయాది దేశానికి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే పాక్‌తో పూర్తిగా దౌత్య, వాణిజ్య సంబంధాలను తెంచుకున్న భారత్.. ఇప్పుడు ఆ దేశాన్ని ఆర్థిక దెబ్బ తీసేందుకు చర్యలు మొదలుపెట్టినట్లు తెలిసింది. ఇప్పటికే పీకల్లోతూ ఆర్థిక కష్టాలతో కొట్టామిట్టాడుతోన్న దాయాది దేశాన్ని మరింత అణగదొక్కేందుకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రణాళికలు రచించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగానే నిర్మలా సీతారామన్ ఆసియా అభివృద్ధి బ్యాంకు అధ్యక్షుడు మసాటో కందాను కలిసి పాకిస్తాన్‌కు నిధులను తగ్గించాలని డిమాండ్ చేశారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇస్లామాబాద్ ఉగ్రవాద నిధులకు మద్దతు ఇస్తోందని, సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆమె ఆరోపించినట్లు సమాచారం. అలాగే.. ఇటాలియన్ ఆర్థిక మంత్రి జియాన్‌కార్లో గియోర్గెట్టిని కూడా కలిసిన నిర్మలమ్మ.. పాక్‌కు విదేశీ నిధులు ఇవ్వొద్దని కోరినట్లు తెలిసింది. వీటితో పాటు.. పాకిస్తాన్‌కు ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ మంజూరు చేసిన 7 బిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీపై కూడా భారత్ ఆందోళన లేవనెత్తనున్నట్లు టాక్. పాకిస్తాన్‌ను తిరిగి ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ గ్రే లిస్ట్‌లో ఉంచేలా ఒత్తిడి తీసుకొచ్చేందుకు భారత్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇదే జరిగితే.. ఇప్పటికే ఆర్థిక కష్టాలతో అతలాకూతలం అవుతోన్న పాక్ ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ సంబంధాలు, ఆర్థిక రంగాన్ని మరింత దెబ్బతీస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పహల్గామ్ టెర్రర్ ఎటాక్ తర్వాత.. పరోక్షంగా దాడికి కారణమైన పాకిస్తాన్‌ను గ్రే లిస్ట్‌లో తిరిగి చేర్చాలని, ఇస్లామాబాద్‌కు అంతర్జాతీయ నిధులను తగ్గించాలని కోరుతూ యూరోపియన్ దేశాలతో కూడా భారతదేశం చర్చలు జరుపుతోందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగించే ఉగ్రవాద కార్యకలాపాలకు ఆర్థిక చేయూత అందిస్తోన్న పాక్‌కు నిధులు కేటాయించవద్దని న్యూఢిల్లీ తమ వాదన వినిపిస్తోంది. ఏడీబీ, ఐఎంఎఫ్ సాయం: ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు ఉద్దేశించిన ఏర్పాటైందే ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ). 1966లో ఫిలిప్పీన్స్ లో ఈ బ్యాంక్ ఏర్పాటైంది. దీని ప్రధాన కార్యాలయం ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో ఉంది. జపాన్ సారథ్యంలో ఏడీబీని ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న పాకిస్తాన్ ఐఎంఎఫ్‌తో పాటు ఏడీబీ నుంచి వచ్చే నిధులపై ఎక్కువగా ఆధారపడుతుంది. పహల్గాం ఉగ్రదాడితో పాక్‌పై గుర్రుగా ఉన్న భారత్.. ఐఎంఎఫ్, ఏడీబీ నిధులు ఆపి పాక్ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టాలని చూస్తోంది. భారత చర్యలు పాక్‌కు భారీ ఎదురు దెబ్బేనని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.



# అవే ఉద్రిక్తతలు



- పదో రోజూ కొనసాగిన పాక్ కాల్పులు
- మోదీతో ఎయిర్‌ఫోర్స్ చీఫ్ కీలక భేటీ
- త్వరలో తగిన సమాధానం: రాజ్‌నాథ్
- ప్రజలు కోరేదే జరుగుతుందన్న మంత్రి
- 'ఆర్డినెన్స్' సిబ్బంది సెలవులు రద్దు
- కరాచీ తీరానికి తుర్కియే యుద్ధనౌక
- త్వరలో వైమానిక ఘర్షణ: పాక్ మంత్రి
- అవసరమైతే భారత్‌పైకి అణుబాంబు
- రష్యాలో పాక్ దౌత్యవేత్త ప్రేలాపనలు



న్యూఢిల్లీ/ఈ కబురు: అవే ఉద్రిక్తతలు. అదే ఉత్కంఠ. పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో భారత్, పాక్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతలు ఏమాత్రం చల్లారడం లేదు. దాయాది కవ్వింపు చర్యలు ఆగడం లేదు. నియంత్రణ రేఖ వెంబడి పాక్ సైన్యం వరుసగా పదో రోజూ కాల్పులకు తెగబడింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం దాకా జమ్మూ కశ్మీర్‌లో కుప్వారా, పూంచ్, రాజౌరీ, మేంధార్, నౌషేరా, సుందర్బనీ, అఖ్నూర్ తదితర 8 ప్రాంతాల్లో కాల్పులు చోటుచేసుకున్నాయి. వాటిని సైన్యం గట్టిగా తిప్పికొట్టింది. వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. పహల్గాం ఉగ్రదాడి అనంతర పరిణామాలు, భారత్-పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలపై చర్చించారు. నావికా దళాధిపతి చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠితో సమావేశమైన 24 గంటల్లోపే ఎయిర్ చీఫ్ మార్షల్‌తో మోదీ మాట్లాడడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉగ్రదాడులపై ప్రతీకారం విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, భారత వాయుసేనతో త్వరలో ఘర్షణ జరగవచ్చంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కొత్త పల్లవి అందుకున్నారు. తమ గగనతలంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన భారత రఫేల్ యుద్ధ విమానాలను అడ్డుకున్నట్టు చెప్పుకున్నారు. మరోవైపు మిత్ర దేశాల మద్దతు కూడగట్టేందుకు పాక్ ప్రయత్నిస్తోంది. తుర్కియేకు చెందిన భారీ యుద్ధనౌక ఆదివారం కరాచీ తీరం చేరుకుంది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై దాడికి తెగబడ్డ వారికి త్వరలో మర్చిపోలేని రీతిలో సమాధానం చెప్పి తీరతామని పునరుద్ఘాటించారు. ''సైనికులను కాపాడటం నా బాధ్యత. ప్రధాని మోదీ పట్టుదల అందరికీ తెలుసు. ప్రజలు కోరుతున్నది ఆయన నాయకత్వంలో జరిగి తీరుతుంది'' అని ప్రకటించారు.

### దీర్ఘకాల సెలవులు రద్దు

ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల సిబ్బందికి దీర్ఘకాల సెలవులు రద్దు చేస్తూ మ్యునీయన్స్ ఇండియా లిమిటెడ్ (ఎంఐఎల్) ఆదేశాలు జారీ చేసింది. ఎంఐఎల్ పరిధిలో 12 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలున్నాయి. సైన్యానికి అవసరమైన ఆయుధాలు వాటిలో తయారవుతాయి. ఆయుధ ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికే సెలవులు రద్దు చేసినట్లు ఎంఐఎల్ అధికారి ఒకరు చెప్పారు.

### భద్రతా మండలికి పాక్

పహల్గాం దాడిని అడ్డు పెట్టుకొని భారత్ తమను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తోందని పాక్ వాపోయింది. దీనిపై ఐరాస భద్రతా మండలిని ఆశ్రయిస్తామని పాక్ ప్రకటించింది. వీలైనంత త్వరగా భద్రతా మండలి భేటీ జరిగేలా చూడాలని ఐరాసలోని తమ శాశ్వత ప్రతినిధి, రాయబారి అసీం ఇఫ్తికార్‌ను పాక్ విదేశాంగ శాఖ ఆదేశించింది. ''సింధూ జల ఒప్పందం నిలిపివేత ప్రాంతీయ శాంతిభద్రతలకు దెబ్బ. భారత్ వైఖరిని అంతర్జాతీయ సమాజానికి వివరిస్తాం'' అని చెప్పుకొచ్చింది. భద్రతా మండలిలో పాక్ తాత్కాలిక సభ్యదేశం.

### నేడు పాక్ పార్లమెంట్ ప్రత్యేక భేటీ

భారత్‌తో ఉద్రిక్తతలపై చర్చించేందుకు పాక్ పార్లమెంట్ సోమవారం సాయంత్రం ప్రత్యేకంగా సమావేశం కానుంది. సింధూ ఒప్పందం నిలిపివేత వంటి అంశాలపైనా చర్చిస్తామని ఎంపీలు తెలిపారు.

### మళ్లీ 'అణు' ప్రేలాపనలు

పాక్ మరోసారి అణు ప్రేలాపనలకు దిగింది. పాక్‌లోని కొన్ని భూభాగాలపై భారత్ త్వరలో దాడి చేయనున్నట్లు తమకు సమాచారముందని రష్యాలో ఆ దేశ రాయబారి మొహమ్మద్ ఖలీద్ జమాలీ చెప్పుకొచ్చారు. ''దాడికి దిగితే భారత్‌కు గట్టిగా బదులిస్తాం. అణ్వాయుధాలు సహా సర్వ శక్తులూ ప్రయోగిస్తాం'' అని హెచ్చరించారు. యుద్ధం జరిగితే పాక్ కచ్చితంగా అణ్వాయుధాలు ప్రయోగిస్తుందన్నారు. భారత్‌పై అణు బాంబులు ప్రయోగిస్తామని పాకిస్తాన్‌మంత్రి హనీఫ్ అబ్బాసీ కొన్ని రోజుల క్రితం హెచ్చరించిన సంగతి తెలిసిందే.

## అన్నీ తప్పుడు కేసులే..
## ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం



ఈ కబురు, ఢిల్లీ: ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆధారాలు లేకుండానే ఆరోపణలు చేస్తున్నారు. ఆధారాలు లేకుండా ఈడీ అధికారులు.. అరెస్ట్ చేస్తున్నారని వ్యాఖ్యలు చేసింది. తప్పుడు కేసులు పెడుతోందని ఘాటుగా స్పందించింది.

దేశంలో ఈడీ కేసుల్లో అరెస్టులపై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా ధర్మాసనం స్పందిస్తూ..'ఆధారాలు లేకుండా ఈడీ అరెస్టులు చేస్తోంది. ఈడీకి ఇదొక అలవాటుగా మారింది. ఇలా అనేక కేసులు మేము చూస్తున్నాం. ఆధారాలు లేకుండానే ఆరోపణలు చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్ లిక్కర్ స్కాంలో ఒక్క పైసా కూడా స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ ఆధారాలు చూపలేదు. గతంలోనూ అనేక కేసుల్లో ఆధారాలు చూపించలేదు. తప్పుడు కేసులు పెడుతుంది. ప్రతీ స్కాంలో ఈడీ తీరు ఇలాగే ఉంది. అరెస్టులు చేయడం అలవాటుగా మారింది అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

## మిస్ వరల్డ్ 2025 పోటీదారులు కళ'కాలం గుర్తుండేలా



ఈ కబురు,హైదరాబాద్: మిస్ వరల్డ్ 2025 అందాల పోటీలు తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా జరనున్న విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న మిస్ వరల్డ్ పోటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, సంస్కృతిని మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ కు చూపించాలని ప్రభుత్వం డిసైడ్ అయ్యింది. ఇందులో భాగంగా.. మిస్ వరల్డ్ 2025 గ్రూప్ 2 పోటీదారులు మే 15న ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామం పోచంపల్లిని సందర్శించనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలలో ఒకటైన పోచంపల్లి ఇక్కత్‌పై ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది.

తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి దాని సంక్లిష్టమైన ఇక్కత్ నేత పద్ధతులకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంది. పోచంపల్లిని యునెస్కో "ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామం"గా గుర్తించింది. ఇది చేతిపనులు, సంస్కృతి, వారసత్వానికి సజీవ మ్యూజియం. మిస్ వరల్డ్ పోటీదారులు ఇక్కత్ సాంప్రదాయ టైఅండ్‌డై ప్రక్రియను అనుభవిస్తారు. నిష్ణాతులైన నేత కార్మికులతో మాట్లాడుతారు. హైదరాబాద్ నిజాంలు ఒకప్పుడు అభిమానించిన డబుల్ ఇకాట్ కళాఖండం అయిన ఐకానిక్ టెలియా రుమల్ తయారీని ప్రత్యక్షంగా వీక్షిస్తారు. ఆచార్య వినోబా భావే నేతృత్వంలోని భూదాన్ ఉద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ గ్రామం వస్త్ర కళాత్మకత, సామాజికసాంస్కృతిక వారసత్వం యొక్క అరుదైన మిశ్రమాన్ని అందిస్తుంది.

మిస్ వరల్డ్ వేదిక అపూర్వమైన అంతర్జాతీయ దృశ్యమానతను అందిస్తున్నందున ఈ ప్రతిష్టాత్మక సందర్శన తెలంగాణ గొప్ప చేనేత వారసత్వాన్ని ప్రపంచ పటంలో ఉంచుతుంది. పోచంపల్లి యొక్క శక్తివంతమైన నేత, గ్రామీణ హస్తకళ మరియు సాంస్కృతిక లోతును ప్రదర్శించడం ద్వారా ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేనేత అభిమానులకు భారతదేశ జీవన సంప్రదాయాల యొక్క శక్తివంతమైన వేడుకగా మారుతుంది. ఈ నెల చివర్లో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే కోసం అంచనాలు పెరుగుతున్న కొద్దీ, పోచంపల్లి సందర్శన ఒక హైలైట్‌గా ఉంటుంది. చేనేత వారసత్వాన్ని, మగ్గం తెలంగాణ కథను ప్రపంచానికి తెలియజేస్తుంది.

## ఇది ట్రంప్ 'సినిమా'.. విదేశాల్లో నిర్మించే చిత్రాలపై 100శాతం టారిఫ్

**విదేశాల్లో నిర్మించి అమెరికాలో విడుదల చేసే సినిమాలపై 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.**

ఈ కబురు,వాషింగ్టన్: టారిఫ్ బాంబుతో ప్రపంచ దేశాలతో పాటు అమెరికన్లనూ వణికిస్తున్నారు అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటికే సుంకాల మోతతో పలు రంగాలను కుదిపేసిన ఆయన.. సినీ పరిశ్రమనూ వదల్లేదు. విదేశాల్లో చిత్రీకరించి అమెరికాలో విడుదల చేసే సినిమాలపై 100శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు తాజాగా సంచలన ప్రకటన చేశారు. కొందరు హాలీవుడ్‌ను నాశనం చేస్తున్నారని, అందుకే ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. ''అమెరికాలో సినీ పరిశ్రమ వేగంగా పతనమవుతోంది. మా దర్శక, నిర్మాతలు, స్టూడియోలను యునైటెడ్ స్టేట్స్ నుంచి దూరం చేసేందుకు ఇతర దేశాలు అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. దీంతో హాలీవుడ్ , ఇతర సినీ రంగ విభాగాలు నాశనమవుతున్నాయి. ఇతర దేశాలు చేస్తున్న సమష్టి కుట్ర ఇది. దీన్ని దేశ భద్రతకు ముప్పుగా పరిగణిస్తున్నాం. అందువల్ల, విదేశీ గడ్డపై నిర్మించి మన దేశంలోకి వచ్చే సినిమాలపై 100శాతం సుంకం విధించే ప్రక్రియను వెంటనే ప్రారంభించేలా వాణిజ్య శాఖ, వాణిజ్య ప్రతినిధులకు అధికారాలు ఇస్తున్నా'' అని ట్రంప్ రాసుకొచ్చారు. దీనిపై అమెరికా వాణిజ్య మంత్రి హోవర్డ్ లుట్నిక్ స్పందిస్తూ.. 'మేం దానిపై పని చేస్తున్నాం' అని సమాధానమిచ్చారు. అయితే, అమెరికాలో సినిమాలను విడుదల చేసే విదేశీ నిర్మాణ సంస్థలకు ఈ టారిఫ్‌లు విధిస్తారా? ఓవర్సీస్‌లో నిర్మించే అమెరికా సినిమాలపై వేస్తారా అన్నదానిపై స్పష్టత లేదు. త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడి కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాలను వస్తువుగా కాకుండా.. మేధో సంపత్తిగా పరిగణిస్తుండటంతో వీటిపై ఎలాంటి టారిఫ్‌లు విధించడం లేదు. అయితే, హాలీవుడ్ వెలుపల షూటింగ్ చేసే సినిమాలు, టెలివిజన్ కార్యక్రమాలకు కొన్ని నగరాలు భారీ ఎత్తున పన్ను మినహాయింపులు కల్పిస్తున్నాయి. దీంతో ఇటీవల కాలంలో చాలా నిర్మాణ సంస్థలు తమ కార్యకలాపాలను హాలీవుడ్ నుంచి టొరంటో (కెనడా), డబ్లిన్ (ఐర్లాండ్) వంటి నగరాలను తరలించాయి. ఈ క్రమంలోనే ట్రంప్ తాజా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.









# స్విగ్గీ 'జీనీ' సేవలు బంద్

**స్విగ్గీలో వస్తువుల డెలివరీ కోసం తీసుకొచ్చిన పికప్ అండ్ డ్రాప్ సేవలను ప్రస్తుతం నిలిపివేశారు.**

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ కీలక నిర్ణయం తీసుకుంది. వస్తువుల పికప్ అండ్ డ్రాప్ కోసం తీసుకొచ్చిన 'స్విగ్గీ జీనీ' సేవలను నిలిపివేసింది. గతంలో 70 నగరాల్లో ఈ సర్వీసు అందుబాటులో ఉండగా.. బెంగళూరు, ముంబయి, ఢిల్లీ వంటి చోట్ల ప్రస్తుతం యాప్‌లో ఈ సేవలు కన్పించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో జీనీ సర్వీసు ఉన్నప్పుడు.. దాన్ని ఎంచుకుంటే 'తాత్కాలికంగా అందుబాటులో లేదు' అనే సందేశం దర్శనమిస్తోంది.

దీనిపై స్విగ్గీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అయితే, ఈ సేవల నిలిపివేత తాత్కాలికమేనని సామాజిక మాధ్యమాల్లో ఓ యూజర్ అడిగిన ప్రశ్నకు బదులిస్తూ వెల్లడించింది. తిరిగి ఎప్పుడు అందుబాటులోకి తెస్తారన్న దాన్ని మాత్రం చెప్పలేదు. కాగా.. దేశవ్యాప్తంగా జీనీ సేవలను నిలిపివేశారా? లేదా ఎంపిక చేసిన నగరాల్లోనే అందిస్తారా? అనే దానిపై మాత్రం స్పష్టత లేదు. నగరాల్లో ఒక చోటు నుంచి మరో చోటుకు వస్తువుల పికప్ అండ్ డ్రాప్ కోసం 2020 ఏప్రిల్‌లో స్విగ్గీ ఈ జీనీ సేవలను ప్రారంభించింది. ఆ తర్వాత 70 నగరాలకు దీన్ని విస్తరించింది. కాగా.. స్విగ్గీ ఇటీవలే తన 10 నిమిషాల ఫుడ్ డెలివరీ సేవలు 'బోల్ట్'ను మరిన్ని నగరాలకు విస్తరించింది. దేశవ్యాప్తంగా 500కు పైగా నగరాలు, పట్టణాల్లో ఈ సేవలు అందిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా 'జీనీ' సర్వీసులను నిలిపివేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే, గతంలోనూ ఈ కంపెనీ ఓసారి పికప్ అండ్ డ్రాప్ సేవలను తాత్కాలికంగా పక్కనబెట్టింది. 2022లో ఫుడ్ డెలివరీ, ఇన్‌స్టామార్ట్ సేవలకు డిమాండ్ పెరిగినప్పుడు 'జీనీ' సర్వీసును నిలిపివేసింది.

ఇక, నేటి స్టాక్ ట్రేడింగ్‌లో స్విగ్గీ షేర్లు రాణిస్తున్నాయి. బోల్ట్ సేవల విస్తరణ నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో నిఫ్టీలో ఈ కంపెనీ షేరు విలువ 4.75శాతం పెరిగి రూ.319.65 వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ నాలుగో త్రైమాసికం ఫలితాలు మే 9వ తేదీన వెల్లడి కానున్నాయి.

# భారత 'యాపిల్' ఇక అమెరికాకే..!

**భారత్‌లో తయారైన ఐఫోన్లు దాదాపు మొత్తం అమెరికా మార్కెట్‌కే చేరనున్నాయి. ఇందుకోసం యాపిల్, ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి.**



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌ల కారణంగా ఆ దేశ మార్కెట్‌ను భారత్ తయారీ యాపిల్ ఫోన్లు ఆక్రమించనున్నాయి. ఈ ఏడాది జూన్ త్రైమాసికం నాటికి భారత్‌లోని ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీల నుంచి కనీసం 12 14 బిలియన్ డాలర్ల ఫోన్లను అక్కడికి ఎగుమతి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ త్రైమాసికం తర్వాత కూడా ఇదే స్థాయిలో ఎగుమతులు చేయగలిగితే 2026 ఆర్థిక సంవత్సరానికి 40 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లు భారత్ ఎగుమతి చేసినట్లు అవుతుంది. మన దేశంలో తయారయ్యే 100 యాపిల్ ఫోన్లలో 80 ఫోన్లు అమెరికాకే చేరనున్నాయి.

"2024లో జూన్ త్రైమాసికంలో దాదాపు 1.1 కోట్ల ఐఫోన్లు విక్రయించాం. అంటే సగటున ఒక దాని ధర 1,100 డాలర్లు అనుకొన్నా.. దాని విలువ 12.1 బిలియన్ డాలర్లు. వాస్తవానికి యాపిల్ అతి తక్కువ విక్రయాలు జరిపింది ఆ త్రైమాసికంలోనే. అంటే ఈసారి 12 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విక్రయించొచ్చు. ఇక భారత మార్కెట్లో ఈ ఫోన్ల డిమాండ్ చాలా వేగంగా పెరుగుతోంది'' అని ఓ నిపుణుడు వెల్లడించాడు.

ఇటీవల కంపెనీ సీఈవో టిమ్ కుక్ కూడా ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికా మార్కెట్లో జూన్ త్రైమాసికంలో విక్రయించే ఐఫోన్లలో అత్యధికంగా భారత్‌లో తయారైనవే ఉంటాయని.. అదే ఐపాడ్స్, మ్యాక్‌బుక్, యాపిల్ వాచ్‌లు, ఎయిర్‌పాడ్స్ వంటివి మాత్రం వియత్నాం నుంచి దిగుమతి చేసుకొంటామన్నారు.

గతంలో భారత్‌లో తయారుచేసిన ఐఫోన్లు యూకే, తుర్కియే, జపాన్ వంటి మార్కెట్లకు వెళ్లేవి. కానీ, వాటిని ఇప్పుడు రీరూట్ చేశారు. ఇప్పుడు ఎగుమతుల డిమాండ్‌ను అందుకోవాలంటే యాపిల్ భారత్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 22 బిలియన్ డాలర్ల నుంచి గణనీయంగా పెంచాల్సి ఉంటుంది. ఇప్పటికే భారత్‌లోని దాని భాగస్వాములు అదే పనిలో ఉన్నారు. టాటా ఎలక్ట్రానిక్స్‌కు చెందిన హోసుర్ కొత్త ఫ్యాక్టరీ ఇప్పటికే పనిచేయడం మొదలుపెట్టింది. ఇక్కడ పాత తరం ఐఫోన్లను అసెంబ్లింగ్ చేస్తున్నారు. ఇక ఫాక్స్‌కాన్ న్యూబెంగళూరు ఫ్యాక్టరీని 2.8 బిలియన్ డాలర్లతో ఏర్పాటుచేసింది. చైనా బయట ఉన్న అతిపెద్ద ఐఫోన్ తయారీ కేంద్రం ఇది. త్వరలోనే పని మొదలుపెట్టవచ్చని భావిస్తున్నారు.

గతేడాది భారత్ 44.5 కోట్ల ఐఫోన్లను తయారుచేసింది. ఇవి ప్రపంచవ్యాప్తంగా మొత్తం విక్రయాల్లో 20శాతం వరకు ఉంటాయి. ఇక్కడ చేసిన వాటిల్లో 1.5 కోట్ల వరకు అమెరికాకు, 1.3 కోట్లు ఇతర విదేశీ మార్కెట్లకు, 1.2 కోట్ల ఫోన్లు దేశీయ మార్కెట్లో విక్రయించింది.
ఇక ఎస్అండ్‌పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ అంచనాల ప్రకారం మార్చి నెలలో భారత్‌లో తయారైన ఐఫోన్లలో 98శాతం అమెరికాకు చేరుకొన్నాయి. వీటి సంఖ్య 31 లక్షల వరకు ఉంటుంది. అదే ఫిబ్రవరిలో 84శాతం అగ్రరాజ్య మార్కెట్‌కు వెళ్లాయి.




# హ్యుందాయ్‌కి షాకిచ్చిన మహీంద్రా.. 40%దిగువకు

**మారుతీ మార్కెట్ వాటా**
**హ్యుందాయ్ మోటార్స్‌కు మహీంద్రా అండ్ మహీంద్రా షాకిచ్చింది. ఏప్రిల్ నెలలో రెండో స్థానాన్ని ఆక్రమించింది.**

**దిల్లీ:** మారుతీ తర్వాత రెండో స్థానంలో కొనసాగుతున్న హ్యుందాయ్ మోటార్స్‌కు మహీంద్రా అండ్ మహీంద్రా షాకిచ్చింది. హ్యుందాయ్‌ను నాలుగో స్థానానికి నెట్టి రెండో స్థానాన్ని ఆక్రమించింది. ఇక కార్ల విక్రయాల్లో అగ్రగామిగా ఉన్న మారుతీ సుజుకీ మార్కెట్ వాటా 40 శాతం దిగువకు చేరింది. టాటా మోటార్స్ మూడో స్థానంలో కొనసాగుతోంది. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఆటోమోటివ్ డీలర్స్ అసోసియేషన్స్ ఏప్రిల్ నెల గణాంకాలను వెలువరించింది. ఏప్రిల్ నెలలో దేశవ్యాప్తంగా 3.49 లక్షల పాసింజర్ వాహనాలు అమ్ముడయ్యాయి. గతేడాది ఇదే నెలలో 3.44 లక్షల వాహన విక్రయాలతో పోలిస్తే 1.55 శాతం మేర వృద్ధి నమోదైనట్లు ఫాడా వెల్లడించింది.

**మారుతీ సుజుకీ సంస్థ ఏప్రిల్ నెలలో 1,38,021** వాహనాలు విక్రయించింది. దేశంలో అమ్ముడైన మొత్తం వాహనాల్లో కంపెనీ మార్కెట్ వాటా 39.44 శాతం. గతేడాది ఇదే నెలలో 1,39,173 యూనిట్లను ఆ కంపెనీ విక్రయించింది. 40.39 శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో నిలిచింది. 202324, 202425 పూర్తి ఆర్థిక సంవత్సరాల్లో కూడా ఆ కంపెనీ 40 శాతానికి పైగా మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో కొనసాగుతూ వచ్చింది. తాజాగా మార్కెట్ వాటా 40 శాతం దిగువకు చేరడం గమనార్హం. ఎస్‌యూవీ విక్రయాలతో జోరుమీదున్న మహీంద్రా అండ్ మహీంద్రా రయ్‌మంటూ రెండో స్థానంలోకి దూసుకొచ్చింది. ఏప్రిల్ నెలలో 48,405 వాహనాలు విక్రయించి 13.83 శాతం మార్కెట్ వాటాను సాధించింది. గతేడాది ఇదే సమయంలో 38,696 (11.23 శాతం) యూనిట్లను విక్రయించి నాలుగో స్థానంలో నిలవడం గమనార్హం. 202425 పూర్తి ఆర్థిక సంవత్సరంలో 12.33 శాతం, 202324 ఆర్థిక సంవత్సరంలో 10.70 శాతం మార్కెట్ వాటా ఉండేది.

**మారుతీ తర్వాత రెండో స్థానంలో ఉన్న హ్యుందాయ్**

మోటార్ ఇండియా లిమిటెడ్ ఏప్రిల్ నెలలో 43,642 యూనిట్లను విక్రయించడం ద్వారా 12.47 శాతం మార్కెట్ వాటాతో నాలుగో స్థానానికి పరిమితమైంది. గతేడాది ఇదే సమయంలో 49,243 యూనిట్లను విక్రయించి 14.29 శాతం వాటాతో రెండో స్థానంలో నిలిచింది. 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో 13 శాతం, 14 శాతం మార్కెట్ వాటాతో రెండో స్థానంలో కొనసాగుతూ వచ్చింది.
టాటా మోటార్స్ సంస్థ ఏప్రిల్ నెలలో 44,065 యూనిట్లను విక్రయించింది. 12.59 శాతం మార్కెట్ వాటాతో మూడో స్థానంలో నిలిచింది. గతేడాది ఇదే నెలలో 46,915 యూనిట్లను విక్రయించి 13.61 శాతం మార్కెట్ వాటాతో హ్యుందాయ్ తర్వాత మూడో స్థానంలో నిలిచిన టాటా మోటార్స్.. ఈ ఏడాది కూడా తన స్థానాన్ని పదిలపరుచుకుంది.

# బంగారంపై ఆర్‌బీఐ మోజు.. 6 నెలల్లో 25 టన్నుల కొనుగోలు.. మొత్తం నిల్వలెంతంటే ?





**బంగారం నిల్వలను ఆర్‌బీఐ పెంచుకుంటూనే ఉంది. తాజాగా మరో 25 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది.**

**ముంబయి:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ పసిడి నిల్వలను భారీగా పెంచుకుంటోంది. ఇతర దేశాల్లోని కేంద్ర బ్యాంకుల మాదిరిగానే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఎప్పటికప్పుడు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. 202425 ఆర్థిక సంవత్సరం రెండో అర్ధభాగంలో 25 టన్నుల పసిడిని కొనుగోలు చేసింది. పసిడి ధరలు రికార్డు స్థాయిలో దూసుకెళ్తున్న వేళ ఇంత పెద్ద మొత్తంలో పుత్తడిని ఆర్‌బీఐ కొనుగోలు చేయడం గమనార్హం. ఈ మేరకు అధికారిక గణాంకాలను తాజాగా విడుదల చేసింది.
2024 సెప్టెంబర్ నాటికి ఆర్‌బీఐ వద్ద 854.73 మెట్రిక్ టన్నుల బంగారం నిల్వలు ఉండగా.. ఆ మొత్తం 879.59 టన్నులకు పెరిగింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 57 టన్నుల పసిడిని ఆర్‌బీఐ కొనుగోలు చేసింది. ఓ వైపు పసిడి ధరలు 30 శాతానికి పైగా పెరిగిన వేళ.. ఈ స్థాయిలో పసిడిని కొనుగోలు చేయడం విశేషం. గడిచిన ఏడేళ్లలో ఈ స్థాయిలో పుత్తడి కొనుగోలు చేయడమూ ఇదే తొలిసారి. ఆర్‌బీఐ వద్ద ఉన్న మొత్తం పసిడి నిల్వల్లో స్థానికంగా 511.99 టన్నులు నిల్వ చేయగా.. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద 348.62 టన్నులు, గోల్డ్ డిపాజిట్ల రూపంలో 18.98 టన్నులు ఉన్నాయి.

గత ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగంలో ఇంగ్లాండ్ నుంచి భారీఎత్తున బంగారం నిల్వలను ఆర్‌బీఐ భారత్‌కు తరలించింది. దాదాపు 100 టన్నుల పసిడిని దేశీయ ఖజానాలో చేర్చింది. 2024 మార్చి 31 నాటికి 408 టన్నులుగా ఉన్న నిల్వలు.. సెప్టెంబర్ 30 నాటికి 510.46 టన్నులకు చేరాయి. 1991 తర్వాత ఈ స్థాయిలో బంగారాన్ని తరలించడం ఇదే తొలిసారి. అప్పట్లో ఆర్థిక సంక్షోభం కారణంగా భారత్ పెద్దఎత్తున పసిడి నిల్వలను తనఖా పెట్టాల్సి వచ్చింది. ఇటీవల కాలంలో భౌగోళిక ఉద్రిక్తలు పెరుగుతున్న వేళ మళ్లీ అదే స్థాయిలో పసిడిని తరలించింది. భారత్ దగ్గర ఉన్న మొత్తం విదేశీ మారకపు నిల్వలల్లో బంగారం వాటా 11.70 శాతానికి చేరింది. ఆరు నెలల క్రితం ఈ మొత్తం 9.32 శాతంగా ఉంది.

# పంచదార ఉత్పత్తి తగ్గుతోంది.. ధర పెరుగుతోంది



**దేశీయంగా పంచదార ఉత్పత్తి తగ్గుతుండగా, ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుత పంచదార సీజన్లో (2024 అక్టోబరు నుంచి 2025 సెప్టెంబరు వరకు) 29.9 మిలియన్ టన్నుల పంచదార మాత్రమే దేశీయంగా ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి.**



**ప్రస్తుత సీజన్ లభ్యత 29.9 మిలియన్ టన్నులే!**
**హైదరాబాద్:** దేశీయంగా పంచదార ఉత్పత్తి తగ్గుతుండగా, ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుత పంచదార సీజన్లో (2024 అక్టోబరు నుంచి 2025 సెప్టెంబరు వరకు) 29.9 మిలియన్ టన్నుల పంచదార మాత్రమే దేశీయంగా ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. క్రితం ఏడాది ఇదే సీజన్లో 34 మిలియన్ టన్నుల పంచదార ఉత్పత్తి నమోదైంది. ప్రస్తుత సీజన్లో ఉత్పత్తి తగ్గడానికి చెరుకు సాగు తగ్గడమే ప్రధాన కారణం. చెరుకు పండించే ప్రాంతాల్లో సాగు విస్తీర్ణం స్వల్పంగా తగ్గడంతో పాటు, కేన్ రికవరీ రేటూ ఆకర్షణీయంగా లేదని తెలుస్తోంది. ఇక్రా నివేదిక కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. దేశవ్యాప్తంగా ప్రస్తుత సీజన్లో పంచదార వినియోగం 28 మిలియన్ టన్నులని అంచనా. ఎగుమతులు 1 మిలియన్ టన్నులుంటాయి. అందువల్ల ఈ ఏడాది సెప్టెంబరు నెలాఖరుకు చక్కెర నిల్వలు (మిగులు చక్కెర) 5.4 మిలియన్ టన్నులకు మించకపోవచ్చని భావిస్తున్నారు. 2024లో చక్కెర మిగులు నిల్వలు 8 మిలియన్ టన్నులుగా ఉన్నాయి.

**కిలో రూ.40 పైనే**
ఉత్పత్తి తగ్గడం వల్ల, ఈ ఏడాది ప్రారంభం నుంచే పంచదార ధర పెరుగుతోంది. ఈ ధర కొంతకాలం ఇప్పటి స్థాయిలోనే అధికంగా కొనసాగుతుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రెండు నెలల్లో కిలో పంచదార ధర రూ.40, ఆ పైన ఉంది. రిటైల్ ధర ఇంకా ఎక్కువగా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి పంచదార ధర ఈ ఏడాది మార్చిలో టన్నుకు 420 డాలర్లు పలికింది. తెల్ల చక్కెర ధర 539 డాలర్లుగా ఉంది.

**రైతుల మేలు కోసం**
పంచదార ఉత్పత్తి ఈ సీజన్లో ఆశించిన స్థాయిలో ఉండదని స్పష్టం కావడంతో, కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకు పంచదారకు ఎఫ్‌ఆర్‌పీ (ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్) ని క్వింటాలుకు రూ.15 చొప్పున పెంచింది. 202526 సీజన్లో ఈ పెంపుదల వర్తిస్తుంది. ఈ ఏడాది అక్టోబరు 1 నుంచి అమల్లోకి వస్తుంది. దీంతో క్వింటాలు చక్కెరకు రూ.355 ధర లభిస్తుంది. బేసిక్ రికవరీ రేటు 10.25% ఉంటే ఈ ధర అమలు చేస్తారు. రికవరీ రేటు దీనికంటే ఎక్కువ ఉంటే ప్రతి 0.1 శాతానికి, క్వింటాలుకు రూ.3.46 చొప్పున ధర పెరుగుతుంది. రికవరీ రేటు తగ్గితే ఇదే విధంగా ధర తగ్గుతుంది. ఎఫ్‌ఆర్‌ఫీ రేటు 202021 సీజన్ నుంచి ఏటేటా పెరుగుతూ వస్తోంది. ప్రస్తుత సీజన్ (202425) కు ఎఫ్‌ఆర్‌పీ రూ.340 అమల్లో ఉంది.

**ఈ 3 రాష్ట్రాల్లో**
దేశీయంగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకల్లో చెరకును రైతులు అధికంగా సాగుచేస్తున్నారు. దేశవ్యాప్తంగా 38 షుగర్ ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయి. ప్రస్తుత సీజన్లో ఇప్పటి వరకు మహారాష్ట్ర, కర్ణాటక ఫ్యాక్టరీల్లో పంచదార ఉత్పత్తి తక్కువగా నమోదైంది. కొంతకాలంగా 'ఇథనాల్ బ్లెండింగ్' కూడా పెరుగుతోంది. 2025 సీజన్ మొదటి 5 నెలల్లో చక్కెర ఫ్యాక్టరీలు 302 కోట్ల లీటర్ల ఇథనాల్‌ను డిస్టిలరీలకు సరఫరా చేశాయి.





మెగాస్టార్ చిరంజీవికి హీరోయిన్ దొరికేసిందా? అంటే అవుననే టాక్ గట్టిగా వినిపిస్తుంది. చిరు ప్రస్తుతం 'విశ్వంభర' సినిమా చేస్తున్నారు. దీనిపై కంటే డైరెక్టర్ అనిల్ రావిపూడితో చేయబోయే మూవీపై అందరి కళ్లున్నాయి. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ కోసం ఓ యంగ్ హీరోయిన్ ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

ఈ ఏడాదికి 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి.. చిరంజీవి కోసం ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైన్ స్క్రిప్ట్ సిద్ధం చేశారు. త్వరలో షూటింగ్ ప్రారంభిస్తారు. ఈ సినిమాలో హీరోయిన్ గా ఎవరు నటిస్తారా అని చాలా పేర్లు వినిపించాయి. ఫైనల్ గా ఇప్పుడు ఓ పేరు ఫిక్సయ్యారు. ఆమెనే కేథరిన్.

# చిరుఅనిల్ రావిపూడి.. హీరోయిన్ దొరికేసిందా?

2013 నుంచి తెలుగులో అడపాదడపా సినిమాలు చేస్తున్న కేథరిన్.. అల్లు అర్జున్ సరసన రెండు మూవీస్ చేసింది. వీటిలో 'సరైనోడు' ఒకటి. ఇందులో ఎమ్మెల్యే పాత్రలో నటించింది. రీసెంట్ టైంలో బింబిసార, మాచర్ల నియోజకవర్గం, వాల్తేరు వీరయ్య తదితర సినిమాల్లో నటించింది.

ఇప్పుడు చిరంజీవి పక్కన హీరోయిన్ గా ఛాన్స్ అంటే కేథరిన్ ని అదృష్టం వరించినట్లే. ప్రస్తుతానికి ఈ విషయం ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. త్వరలో మిగతా హీరోయిన్లతో పాటు ఈమె గురించి టీమ్ ప్రకటిస్తారేమో? వచ్చే ఏడాది సంక్రాంతికి కానుకగా ఈ మూవీ థియేటర్లలో రానుంది.




# స్పోర్ట్స్ డ్రామాలో సుహాస్.. తమిళంలో అరంగేట్రం

కలర్ ఫోటో, రైటర్ పద్మభూషణ్ తదితర సినిమాలతో ఆకట్టుకున్న హీరో సుహాస్.. ఇప్పుడు తమిళ చిత్రసీమలోనూ అడుగుపెట్టాడు. సూరి హీరోగా నటిస్తున్న ఓ మూవీలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇందుకు సంబంధించిన ఫస్ట్ లుక్ ని తాజాగా రిలీజ్ చేశారు.
సూరి, మహిమ నంబియార్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా మండాడీ. ఇందులో తెలుగు నటుడు సుహాస్ కీలక పాత్ర చేస్తున్నాడు. లుంగీ, నెరిసిన జుట్టుతో సునామీ రైడర్స్ అనే జెర్సీతో కనిపించాడు. ప్రతినాయక పాత్రలా అనిపిస్తోంది. మతిమారన్ దర్శకుడు కాగా త్వరలో రిలీజ్ వివరాలు ప్రకటించనున్నారు. జీవీ ప్రకాశ్ సంగీతమందిస్తున్నాడు.



# సగం బాలీవుడ్ అమ్ముడుపోయింది

## ప్రకాశ్‌రాజ్ వ్యాఖ్యలు



**బాలీవుడ్ నటీనటులను ఉద్దేశించి ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ కీలక వ్యాఖ్యలు చేశారు.**

**ముంబయి:** విషయం ఏదైనా దేశ రాజకీయాలపై తరచూ తన అభిప్రాయాలను తెలియజేస్తుంటారు ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్. ప్రభుత్వ విధి విధానాలపై 'ఎక్స్' వేదికగా తన గళాన్ని వినిపిస్తుంటారాయన. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన రాజకీయాలను ఉద్దేశించి మాట్లాడారు. బాలీవుడ్‌లో ఉన్న తన తోటి నటీనటులు ఈ అంశంపై స్పందించకపోవడం గురించి ఆయన మాట్లాడారు. హిందీ పరిశ్రమలోని చాలామంది ప్రభుత్వానికి అమ్ముడుపోయారన్నారు. అందుకే వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడరన్నారు.

''ప్రభుత్వం ఏదైనా సరే.. చర్చలను అణచివేస్తుంది. మరో విషయం ఏమిటంటే.. ఒక విషయంపై మాట్లాడాలా? లేదా అనేది నటీనటులపైనే ఆధారపడి ఉంటుంది. సినిమాల మేకింగ్ విషయంలో వారికంటూ ఒక అవగాహన ఉండాలి. ఆ సినిమాను విడుదల చేయడానికి కూడా పోరాటం చేయాల్సి ఉంటుంది. నిజం చెప్పాలంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు ఎందుకు మాట్లాడరంటే.. ఇండస్ట్రీలోని సగం మంది నటీనటులు అమ్ముడుపోయారు. మరికొంతమందికి మాట్లాడే ధైర్యం లేదు. నా మిత్రుడు ఒకరు ఇదే విషయాన్ని చెప్పాడు. 'ప్రకాశ్ రాజ్ నీకు ధైర్యం ఉంది. నువ్వు మాట్లాడగలుగుతున్నావు. కానీ నాకు అంత ధైర్యం లేదు' అన్నాడు. అతడి పరిస్థితి నేను అర్థం చేసుకోగలను. కానీ ఒక్క విషయాన్ని చెప్పగలను. నేరాలు చేసిన వారినైనా చరిత్ర వదిలేస్తుందేమో కానీ, మౌనంగా కూర్చున్నవారిని మాత్రం విడిచిపెట్టదు. ప్రతిఒక్కరూ బాధ్యత వహించాల్సిందే'' అని ప్రకాశ్ రాజ్ తెలిపారు.

బాలీవుడ్‌లో తనకు అవకాశాలు తగ్గడంపై మాట్లాడుతూ.. ''నేను ఏదైనా సూటిగా మాట్లాడతాను. రాజకీయ విషయాలపై నా అభిప్రాయాన్ని ఎప్పటికప్పుడు బయటపెడుతుంటా. ఒకవేళ నాతో వర్క్ చేస్తే.. భవిష్యత్తులో తమకు సమస్యలు వస్తాయని వారు భావించి ఉండొచ్చు. అందుకే నాకు అవకాశాలు తగ్గాయి. ఇలాంటి పరిస్థితులు చూసిన తర్వాతే.. విషయం ఏదైనా గళం విప్పాలనే భావన నాకు కలిగింది'' అని ఆయన వెల్లడించారు.



# ఆరోగ్యంపై రూమర్స్ స్పందించిన నటుడు ఉపేంద్ర

తన ఆరోగ్యంపై వచ్చిన రూమర్స్‌పై నటుడు ఉపేంద్ర స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. నటుడు ఉపేంద్ర అనారోగ్యానికి గురయ్యారంటూ కన్నడ మీడియాలో వార్తలొచ్చాయి. దీంతో, సోషల్ మీడియా వేదికగా పలువురు అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. వాటిపై ఉపేంద్ర తాజాగా స్పందించారు. ''నేను ఆరోగ్యంగానే ఉన్నా. రెగ్యులర్ చెకప్ కోసం ఆస్పత్రికి వెళ్లా. రూమర్స్ నమ్మకండి'' అని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పోస్టు పెట్టారు. 'యూఐ' సినిమా షూటింగ్ సమయంలోనే ఉపేంద్రకు అనారోగ్య సమస్యలు తలెత్తాయని, ఇప్పుడు ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రిలో చేరారంటూ కన్నడ మీడియా పేర్కొంది.

**సినిమాల విషయానికొస్తే.. గతేడాది 'యూఐ'తో** ప్రేక్షకుల ముందుకొచ్చిన ఉపేంద్ర ప్రస్తుతం పలు చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఆయన, శివ రాజ్‌కుమార్ కలిసి నటిస్తున్న '45' మూవీ ఆగస్టు 15న విడుదల కానుంది. మరోవైపు, ఆయన కీలక పాత్ర పోషించిన 'కూలీ' ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. అందులో రజనీకాంత్ హీరో.


# బాలి ట్రిప్ అంతా వీల్ ఛైర్ లోనే.. రష్మీ వీడియో

యాంకర్ రష్మీ పేరు చెప్పగానే సుడిగాలి సుధీర్ గుర్తొస్తాడు. జబర్దస్త్ షోతో వీరి ప్రయాణం మొదలైంది. తర్వాత కలిసి చాలా షోలు చేశారు. ప్రస్తుతానికైతే ఎవరికి వాళ్లు సెపరేట్ గా షోలు చేసుకుంటున్నారు. సరే ఈ సంగతి పక్కనబెడితే గత నెలలో రష్మీకి ఆపరేషన్ జరిగింది. భుజం నొప్పి ఎక్కువయ్యేసరికి సర్జరీ చేయించుకున్న విషయాన్ని బయటపెట్టింది.

ఏప్రిల్ 18న ఆపరేషన్ జరగ్గా.. వారం రోజులు కూడా తిరగకుండానే ఏప్రిల్ 24న బాలి ట్రిప్ వెళ్లింది. ఇంత త్వరగా ఎలా కోలుకుందా అని అనుకున్నారు. కానీ రెండు నెలల ముందే ఇదంతా ఫిక్స్ కావడంతో క్యాన్సిల్ చేయలేకపోయానని, తన పుట్టినరోజుని సెలబ్రేట్ చేసే ట్రిప్ కావడంతో తప్పక వెళ్లాల్సి వచ్చిందని రషమీ చెప్పకొచ్చింది.

నడిచే అవకాశం లేనప్పటికీ, వీల్ ఛైర్ లోనే తిరుగుతూ బాలి ట్రిప్ పూర్తి చేసి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియోనే ఇప్పుడు ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. ఈ ట్రిప్ కి వెళ్లడం ఏమో గానీ అమ్మ తనని జీవితాంతం దెప్పిపొడవడం గ్యారంటీ అని చెప్పకొచ్చింది.

ట్రిప్ కి వెళ్లానన్న మాటే గానీ.. ఊయల ఊగడం, డైవింగ్ చేయడం, ఇసుకలో ఆడుకోవడం, వాటర్ రైడ్స్ చేయడం, డ్యాన్సింగ్ లాంటివి చేయలేదని.. చివరకు బీచ్ లో స్నానం కూడా చేయలేకపోయానని రష్మి చెప్పకొచ్చింది. రిచి, నీనా, శ్రుతి అనే ముగ్గురు స్నేహితులతో కలిసి రష్మీ ఈ ట్రిప్ కి వెళ్లి వచ్చింది.





## ప్యాట్ కమ్మిన్స్ అరుదైన రికార్డు..
# ఐపీఎల్ చరిత్రలోనే

**ఐపీఎల్-2025లో ఉప్పల్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ బంతితో మ్యాజిక్ చేశాడు. తన అద్భుత బౌలింగ్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ టాపర్డర్‌ను కుప్పకూల్చాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే కరుణ్ నాయర్‌ను ఔట్ చేసి తన జట్టుకు అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు.**

ఆ తర్వాత మూడో ఓవర్ మొదట బంతికి ఫాఫ్ డుప్లెసిస్, ఐదో ఓవర్ మొదటి బంతికి అభిషేక్ పోరెల్‌ను కమ్మిన్స్ పెవిలియన్‌కు పంపాడు. కమ్మిన్స్ ఓవరాల్‌గా తన 4 ఓవర్ల కోటాలో 19 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో కమ్మిన్స్ ఓ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఐపీఎల్‌లో ఒక ఇన్నింగ్స్ పవర్ ప్లేలో అత్యధిక వికెట్లు తీసిన కెప్టెన్‌గా కమ్మిన్స్ చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఒక ఇన్నింగ్స్ పవర్ ప్లే ఏ కెప్టెన్ కూడా మూడు వికెట్లు సాధించలేకపోయాడు. అక్షర్ పటేల్(ఢిల్లీ క్యాపిటల్స్), జహీర్ ఖాన్(ఢిల్లీ క్యాపిటల్స్), షాన్ పోలాక్(ముంబై ఇండియన్స్) వంటి కెప్టెన్లు ఐపీఎల్ ఇన్నింగ్స్ పవర్ ప్లేలో 2 వికెట్లు పడగొట్టారు. తాజా మ్యాచ్‌తో ఈ త్రయాన్ని కమ్మిన్స్ అధిగమించాడు. మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ నామమాత్రపు స్కోర్‌కే పరిమితమైంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన 7 వికెట్ల నష్టానికి ఢిల్లీ 133 పరుగులు చేసింది. 29 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన ఢిల్లీని స్టబ్స్(41 నాటౌట్), అశుతోష్ శర్మ(41) ఆదుకున్నారు. ఎస్ఆర్‌హెచ్ బౌలర్లలో కమ్మిన్స్ మూడు, ఉనద్కట్, హర్షల్ పటేల్, మలింగ తలా వికెట్ సాధించారు.




# వైభవ్ ఆట ఆకట్టుకుంది
## ప్రధాని మోదీ ప్రశంసలు



**ఐపీఎల్-2025లో సంచలన బ్యాటింగ్‌తో అందరికంటా పడిన వైభవ్ సూర్యవంశీ ని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలతో ముంచెత్తారు. అతడు పడిన కష్టం, ఆడిన తీరు తనని అమితంగా ఆకట్టుకుందని అన్నారు. బిహార్‌లో 'ఖేలో ఇండియా' గేమ్స్ ఆరంభోత్సవం సందర్భంగా మోదీ వీడియో సందేశం ఇచ్చారు.**

**కళ్లుచెదిరే ప్రదర్శన**

ఈ సందర్భంగా క్రీడాకారుల కష్టాన్ని కొనియాడిన ఆయన వైభవ్ విధ్వంసక శతకాన్ని ఆ వీడియో సందేశంలో ప్రముఖంగా ప్రస్తావించారు. 'బిహార్ ముద్దుబిడ్డ వైభవ్ సూర్యవంశీ. అతను ఆడిన మ్యాచ్‌ను చూశాను. 14 ఏళ్ల కౌమార ప్రాయంలోనే కళ్లుచెదిరే ప్రదర్శన కనబరిచాడు. ఇన్నాళ్లు ఏ భారత బ్యాటర్‌కు సాధ్యంకానీ రికార్డును సాధించిన ఘనత వైభవ్‌కే దక్కుతుంది. ఇంతచిన్న వయసులో అంతటి ఇన్నింగ్స్ ఆడటం మాటలు కాదు. దీనికోసం అతనెంతో కష్టపడ్డాడు. ఆటకోసం తపించాడు.

అంకితభావంతో ముందడుగు వేశాడు. అతన్ని చూస్తుంటే ముచ్చటేస్తుంది' అని ఆ సందేశంలో ప్రశంసల మోదీ వర్షం కురిపించారు. 'ఖేలో ఇండియా' కార్యక్రమంతో తమ ప్రభుత్వం క్రీడాకారుల సాఫల్యం కోసం కృషిచేస్తోందని చెప్పారు. అన్ని రకాలుగా అండదండలు అందించేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

కొత్తకొత్త క్రీడలపై కూడా కసరత్తు చేయాలి మన భారత అథ్లెట్లు క్రికెట్, హాకీలే కాదు కొత్త కొత్త క్రీడలపై కూడా కసరత్తు చేయాలని ప్రధాని సూచించారు. గ్రామీణ క్రీడ ఖో-ఖోతో పాటు గట్కా, మల్లకంభ, యోగాసన తదితర కొత్త క్రీడల్ని 'ఖేలో-ఇండియా'లో భాగం చేశామని చెప్పారు. కాగా ఐపీఎల్2025 మెగా వేలంలో వైభవ్‌ను రాజస్తాన్ రాయల్స్ రూ. 1.1 కోట్లకు కొనుగోలు చేసింది.

**వేగవంతమైన సెంచరీ**

ఈ టీనేజ్ కుర్రాడు వైభవ్ గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో విధ్వంసరచన చేశాడు. కేవలం 35 బంతుల్లోనే వేగవంతమైన సెంచరీ సాధించిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇది రెండో ఫాస్టెస్ట్ సెంచరీగా నిలిచింది. 30 బంతుల్లో గేల్ చేసిన సెంచరీ మొదటి స్థానంలో ఉంది.

**ఇదిలా ఉంటే..**

గుజరాత్‌పై సెంచరీ చేసిన తర్వాత వైభవ్ సూర్యవంశీ పెద్దగా ఆకట్టుకోలేకపోతున్నాడు. గత రెండు మ్యాచ్‌లలో ఈ కుర్రాడు విఫలమయ్యాడు. ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో డకౌట్ అయిన వైభవ్.. ఆదివారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్‌లో నాలుగు పరుగులు చేసి వెనుదిరిగాడు. అయితే, వైభవ్ ప్రస్తుతం నేర్చుకునే దశలోనే ఉన్నాడని.. తప్పక తన పొరపాట్లను సరి చేసుకుంటాడని పలువురు మాజీ క్రికెటర్లు అతడికి అండగా నిలుస్తున్నారు.



# మహ్మద్ షమీకి హత్య బెదిరింపులు

టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీకి హత్య బెదిరింపులు రావడం ప్రస్తుతం సంచలనంగా మారింది. షమీని హత్య చేస్తామంటూ బెదిరింపు మెయిల్ వచ్చిందని అతని సోదరుడు హసీబ్ వెల్లడించాడు. అంతేకాకుండా కోటి రూపాయలు డిమాండ్ చేసినట్లు హసీబ్ తెలిపాడు. ఈ ఘటనపై షమీ సోదరుడు ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఎస్పీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపడతున్నారు. పోలీసులు తమ ప్రాథమిక దర్యాప్తులో రాజ్‌పుత్ సిందార్ అనే వ్యక్తి ఈ బెదిరింపు ఇమెయిల్ పంపినట్లు గుర్తించారు. కాగా ఇటీవల టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు కూడా ఇటువంటి బెదిరింపులే వచ్చాయి. ఈ మెరకు ఢిల్లీ పోలీసులకు గంభీర్ ఫిర్యాదు చేశాడు. కాగా మహ్మద్ షమీ ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్నాడు. గాయం నుంచి కోలుకుని ఛాంపియన్స్ ట్రోఫీ2025లో పర్వాలేదనిపించిన షమీ.. ఐపీఎల్‌లో మాత్రం తేలిపోతున్నాడు. షమీ ఇప్పటివరకు 9 మ్యాచ్‌ల్లో 56.17 సగటుతో 6 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. ఇంగ్లండ్‌తో జరగనున్న టెస్టు సిరీస్‌లో షమీ భారత తరపున ఆడనున్నాడు.

## ఎస్ఆర్‌హెచ్ కొంపముంచిన వరుణుడు..
# ప్లే ఆఫ్స్ రేసు నుంచి ఔట్




ఐపీఎల్2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు తీవ్ర నిరాశ ఎదురైంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్, ఎస్ఆర్‌హెచ్ మధ్య జరుగుతున్న కీలక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. దీంతో ప్లే ఆఫ్స్ రేసు నుంచి సన్‌రైజర్స్ నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ బౌలర్లు అద్భుతంగా రాణించారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ రైజర్స్ బౌలర్లు దాటికి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 133 పరుగులకే పరిమితమైంది. దీంతో ఈ మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ విజయం ఖాయమని అంతా భావించారు. సరిగ్గా ఇదే సమయంలో వరుణుడు ఎంట్రీ ఇచ్చాడు. ఢిల్లీ బ్యాటింగ్ అనంతరం భారీ వర్షం కురిసింది. దీంతో మైదానం ఔట్ ఫీల్డ్ చిత్తడిగా మారింది. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికి మైదానం సిద్ధం చేసేందుకు దాదాపు గంటకుపైగా సమయం పట్టే సూచనలు కన్పించాయి. దీంతో అంపైర్‌లు మ్యాచ్ రద్దు చేశారు. ఈ క్రమంలో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించింది. 13 పాయింట్లతో ఢిల్లీ క్యాపిటల్స్ ఆరో స్థానానికి చేరుకుంది. అయితే ఈ మ్యాచ్‌లో గెలిచి ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలన్న హైదరాబాద్ ఆశలు మాత్రం ఆడియాశలు అయ్యాయి. ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడిన సన్‌రైజర్స్ కేవలం మూడింట మాత్రమే విజయం సాధించి ఇంటిముఖం పట్టింది.





# రోహిత్‌కు ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీసే చివరిదా?

రోహిత్ శర్మ టెస్టు భవితవ్యం వచ్చే నెలలోనే తేలిపోనుంది. ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ కోసం మరికొద్దిరోజుల్లో స్క్వాడ్‌ను ప్రకటించేందుకు బీసీసీఐ సిద్ధమవుతోంది. గత ఆస్ట్రేలియా పర్యటన సమయంలోనే రోహిత్ శర్మ టెస్టులకు వీడ్కోలు పలుకుతాడని అంతా భావించారు. కానీ, అలాంటిదేమీ లేదని తేల్చి చెప్పాడు. అయితే, ఐపీఎల్ ముగిసిన తర్వాత టీమ్‌ఇండియా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. కెప్టెన్‌గా రోహిత్ శర్మకే అవకాశం ఇస్తారని వార్తలు వస్తున్నాయి. అలాగే ఈ సిరీసే అతడి టెస్టు కెరీర్‌కు చివరిదని తెలుస్తోంది. అలాగే రోహిత్‌కు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్‌ను నియమించనున్నట్లు సమాచారం. జస్‌ప్రీత్ బుమ్రా కు బదులు గిల్‌కు అవకాశం ఇస్తారని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. బుమ్రా ఐదు టెస్టుల్లోనూ ఆడటం కష్టమేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వెన్ను నొప్పి మళ్లీ తిరగబెట్టే అవకాశం లేకపోలేదని.. అతడిపై ఒత్తిడి తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని కథనాల్లో వెల్లడవుతోంది. "ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ నాలుగో సీజన్ వచ్చే నెల నుంచి ప్రారంభం కానుంది. జట్టు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. గౌతమ్ గంభీర్ కూడా ఇదే మైండ్‌సెట్‌తో ఉంటాడు. సుదీర్ఘకాలం తనతో పనిచేసే ఆటగాళ్లపై దృష్టిపెడతాడు. కీలకమైన సిరీస్‌ల విషయంలో ఏమాత్రం అలసత్వం వహించడు. గత రెండు టెస్టు సిరీసుల్లో ఫలితం అనుకున్నట్లుగా రాలేదు. దీంతో ఇంగ్లాండ్ సిరీస్ భారత్‌తోపాటు గంభీర్‌కు కీలకం. శుభ్‌మన్ గిల్ కు వైస్ కెప్టెన్సీ ఇవ్వడంపైనా సమాలోచనలు చేస్తున్నారు. అయితే, వన్‌డౌన్‌లో వస్తున్న అతడు నిలకడగా ఆడలేకపోవడం మైనస్‌గా మారే ప్రమాదం లేకపోలేదు. ఒకవేళ టెస్టుల నుంచి రోహిత్ వీడ్కోలు తీసుకుంటే.. గిల్ ఓపెనర్‌గా వచ్చే ఛాన్స్ ఉంది. బుమ్రా పూర్తిస్థాయిలో మ్యాచులు ఆడటం కష్టమే. అందుకే, ఉపసారథ్యం నుంచి తప్పించే అవకాశాలు ఉన్నాయి" అని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

# మేం స్వేచ్ఛగా ఆడాల్సిన సమయమిదే: కరుణ్ నాయర్



ఐపీఎల్‌లో ఇవాళ సన్‌రైజర్స్ హైదరాబాద్, దిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. నాకౌట్ దశకు చేరుకోవాలంటే ఈ మ్యాచ్ ఇరు జట్లకూ అత్యంత కీలకం. ఎస్ఆర్‌హెచ్ కంటే దిల్లీకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో దిల్లీ క్యాపిటల్స్ ఐదో స్థానంలో కొనసాగుతోంది. పది మ్యాచుల్లో ఐదు విజయాలు నమోదు చేసిన దిల్లీ.. ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలంటే మిగిలిన నాలుగింట్లో కనీసం రెండు మ్యాచుల్లో గెలవాలి. ఇవాళ సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో దిల్లీ తలపడనుంది. ఈ క్రమంలో తమ గేమ్ ప్లాన్‌పై దిల్లీ బ్యాటర్ కరుణ్ నాయర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నిర్భయంగా, స్వేచ్ఛగా ఆడేసే సమయం ఆసన్నమైందని పేర్కొన్నాడు. "మాకు ప్రతి మ్యాచ్ విజయం కీలకం. జట్టులో జోష్ తెప్పించాల్సిన అవసరం ఉంది. ఈ సీజన్‌లో అన్ని మ్యాచుల్లో విజయం సాధించేందుకు తీవ్రంగా శ్రమించాం. ప్రస్తుతం ఈ స్థానంలో ఉన్నాం. మున్ముందు మ్యాచుల్లో మరింత స్వేచ్ఛగా ఆడేందుకు ప్రయత్నిస్తాం. మేం కుదురుకునేందుకు మాకు తగినంత సమయం దొరికింది. కీలక సమయంలో దూకుడుగా ఆడాల్సిన అవసరం ఉంది. నేను ఇప్పటికీ బాగానే బ్యాటింగ్ చేస్తున్నా. అయితే, 20 పరుగులను పెద్ద స్కోర్లుగా మలచాలి. ఒక్కోసారి ఆ 20 పరుగులే ప్రభావం చూపించే అవకాశం లేకపోలేదు" అని కరుణ్ నాయర్ వెల్లడించాడు. స్మరన్ స్థానంలో హర్ష్ దూబె సన్‌రైజర్స్ హైదరాబాద్ కు ప్లేఆఫ్స్ అవకాశాలు తక్కువే కానీ.. ప్రతి మ్యాచ్‌లో గెలవాల్సిందే. ఈ క్రమంలో ఎస్ఆర్‌హెచ్ ఆటగాడు స్మరన్ రవిచంద్రన్ గాయం కారణంగా టోర్నీ నుంచి వైదొలిగాడు. అతడికి బదులు దేశవాళీ స్టార్ హర్ష్ దూబెను సన్‌రైజర్స్ తీసుకుంది. రూ. 30 లక్షల ప్రాథమిక ధరకే సన్‌రైజర్స్ జట్టుతో హర్ష్ చేరనున్నాడు. 22 ఏళ్ల హర్ష్ దూబె దేశవాళీలో 16 టీ20లు ఆడి 9 వికెట్లు పడగొట్టాడు.

# సన్ రైజర్స్‌తో మ్యాచ్..
## రాహుల్ దగ్గర ఆటోగ్రాఫ్ తీసుకున్న ఎమ్మెల్యే కూతురు క్రికెట్

**సన్ రైజర్స్‌తో మ్యాచ్.. రాహుల్ దగ్గర ఆటోగ్రాఫ్ తీసుకున్న ఎమ్మెల్యే కూతురు సోమవారం(మే 5) సన్ రైజర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తో జరగబోయే మ్యాచ్ కు ముందు ఒక అద్భుతమైన సీన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఉప్పల్ వేదికగా జరగబోయే ఈ మ్యాచ్ కు ముందు ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో పాటు అతని కుమార్తె శ్రీనికతో మాట్లాడుతూ కనిపించాడు. ఈ వీడియోలో చెప్పులు లేకుండా ఉన్న రాహుల్.. ఢిల్లీ క్యాపిటల్స్ స్లీవ్‌లెస్ ట్రైనింగ్ కిట్‌ను ధరించాడు. ఎమ్మెల్యే, అతని కుమార్తెతో కాసేపు మాట్లాడిన తర్వాత శ్రీనిక ఇచ్చిన టీ-షర్టుపై రాహుల్ తన ఆటోగ్రాఫ్ ఇచ్చాడు. టీ షర్ట్ పై సంతకం చేసిన తర్వాత తండ్రి-కూతుర్లతో సెల్ఫీ దిగి ఫోటోకు పోజులిచ్చాడు.**

ఆ రాజకీయ నాయకుడు కేఎల్ రాహుల్ శిక్షణ కిట్‌కి అభిమాని అని తెలుస్తోంది. రాహుల్ తో మాట్లాడిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసి తన అనుభవాలను పంచుకున్నాడు. తన ఎక్స్ ఖాతాలో ఇలా రాసుకొచ్చాడు. "కేఎల్ రాహుల్ తో సమయం గడపడం చాలా బాగుంది. నాకు అతని దుస్తుల రంగు చాలా నచ్చింది. పింక్ పర్ఫెక్ట్".అని అయన తెలిపాడు. ఈ సీజన్ లో రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ తరపున అద్భుతంగా రాణిస్తున్నాడు. ఇప్పటివరకు 9 ఇన్నింగ్స్‌లో 53 యావరేజ్..146.06 స్ట్రైక్ రేట్‌తో 371 పరుగులు చేసి ఢిల్లీ జట్టు తరఫున అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచాడు.

సొంతగడ్డపై తమ చివరి మ్యాచ్‌ల్లో కోల్‌కతా, ఆర్సీబీ చేతిలో ఓడిపోయిన అక్షర్ పటేల్ సేన ఈ పోరులో తప్పకుండా నెగ్గాలని టార్గెట్‌గా పెట్టుకుంది. అయితే, గత పోరులో గాయపడ్డ కెప్టెన్ అక్షర్ ఆడే విషయంలో అనుమానాలు ఉన్నాయి. ప్రస్తుతం ఢిల్లీ 10 మ్యాచ్‌ల్లో ఆరు విజయాలతో 12 పాయింట్లు సాధించి ఐదో ప్లేస్‌లో ఉంది. ప్లేఆఫ్స్ రేసులో ముందంజ వేయాలంటే ఇన్‌ఫామ్ బ్యాటర్లు కేఎల్ రాహుల్, డుప్లెసిస్, అభిషేక్ పోరెల్ మరింత మెరుగ్గా ఆడాల్సిన అవసరం ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ లో సన్ రైజర్స్ ఓడిపోతే ప్లే ఆఫ్స్ రేస్ నుంచి నిష్క్రమిస్తుంది.

